ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 24 : ఇంటర్ ఫలితాల్లో మెదక్ జిల్లా వెనుకబడింది. 2023-24 విద్యా సంవత్సరంలో ప్రథమ సంవత్సరం 28వ స్థానం, ద్వితీయ సంవత్సరం 31వ స్థానంలో నిలువగా.. 2024-25 విద్యా సంవత్సరంలో ప్రథమ సంవత్సరం అట్టడుగు స్థానమైన 33వ స్థానం, ద్వితీయ సంవత్సరం 31స్థానంలో నిలిచింది. ఈ సంవత్సరం సైతం గతేడాదిలాగానే బాలుర కంటే బాలికలే పైచేయి సాధించారు. ఈ సంవత్సరం మార్చి 5వ తేదీ నుంచి 25వ తేదీ వరకు పరీక్షలు జరిగాయి. జిల్లాల్లో 30 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మొత్తం (జనరల్, ఒకేషనల్ కలిపి) 11,725 మంది విద్యార్థులకు 6,456 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. ఇందులో ప్రథమ సంవత్సరంలో 6,153 మంది విద్యార్థులకు కేవలం 3,028 మంది మాత్రమే (49.21 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 5,572 మంది విద్యార్థులకు 3,428 మంది మాత్రమే (61.52 శాతం)ఉత్తీర్ణులయ్యారు.

బాలికలదే హవా..

ఇంటర్ ఫలితాలలో ఈసారి సైతం జిల్లాలో బాలికలే హవా కొనసాగించారు. ప్రథమ సంవత్సరంలో 2,370 మంది బాలురు పరీక్షలు రాయగా 874 మంది మాత్రమే ఉత్తీర్ణత (36.88శాతం) సాధించారు. బాలికలు 2,89 9 మంది పరీక్షలు రాయగా 1,904 మంది ఉత్తీర్ణత(65.68 శాతం) సాధించారు. ద్వితీ య సంవత్సరంలో 2,168 మంది బాలురు పరీక్షలు రాయగా 1,109 మంది ఉత్తీర్ణత (51. 15 శాతం) సాధించారు. బాలికలు 3,1 49 మంది రాయగా, 1,713 మంది ఉత్తీర్ణత(54.40 శాతం) సాధించారు. ప్రథమ, ద్వితీ య సంవత్సరంలో బాలుర కంటే బాలికలే ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు చెందిన దస్తారి శివసాయి ప్రథమ సంవత్సరంలో (ఎం పీసీ) 470 మార్కులకు 466 మార్కులు సాధించినట్లు ఇంటర్ నోడల్ అధికారి మాధవి తెలిపారు.

తేజస్విని (977/1000) మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థిని

ఒకేషనల్‌లో..

ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో 634 మంది బాలబాలికలు పరీక్ష రాయగా, 441 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 505 మందికి 415 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

మే 22 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

మే 22 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

మే 22 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం ద్వితీయ సంవత్సర పరీక్షలు జరుగనున్నాయని ఇంటర్ నోడల్ అధికారి మాధవి తెలిపారు రీకౌంటింగ్, రివెరిఫికేషన్‌కు వారం రోజులు గడువు ఇవ్వనున్నారు. రీ వెరిఫికేషన్‌కు రూ. 600, రీ కౌంటింగ్‌కు రూ. వంద ఫీజు చెల్లించాలన్నారు.

అధైర్య పడొద్దు .. పార్టీ అండగా ఉంటుంది

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి

మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్, నాయకులు

సోషల్ మీడియా వారియర్ నర్సింగరావును ఓదార్చుతున్న మాజీ మంత్రి కేటీఆర్

మెదక్ మున్సిపాలిటీ/రామాయంపేట, ఏప్రిల్ 22 : ప్రతి కార్యకర్తకూ బీఆర్ఎస్ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ఇటీవల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మెదక్ ఎమ్మెల్యే చేసిన అనుచిత వాఖ్యాలను ఖం డిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన నార్సింగ్ మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ నర్సింగ్‌రావును ఎ మ్మెల్యే ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణారహితంగా చితకబాదడాన్ని ఆమె ఖండించారు. ఈ నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను, మాజీ మంత్రి హరీశ్‌రావులను వారి నివాసాలలో నర్సింగ్‌రావుతో పాటు మెదక్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో వెళ్లి కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను మరిచి కక్ష సాధింపు చర్యలు కొనసాగిస్తున్నదని పద్మాదేవేందర్ రెడ్డి మండిపడ్డారు. ఆమె వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, నార్సింగి మండల బీఆర్ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, సుజాత, స్వామి, కృష్ణారెడ్డి, ప్రభురెడ్డి, లింగారెడ్డి, ఉమామహేశ్వర్, అహ్మద్, కిరణ్, రాజు ఉన్నారు.

సామాన్యులకు అందుబాటులో 'భూభారతి'

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

భూభారతి అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

రేగోడ్, ఏప్రిల్ 22 : భూభారతి చట్టంలో భూసమస్యలు ఎలా పరిష్కరించుకోవాలో మంగళవారం రేగోడ్ రైతువేదికలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ రాహుల్‌రాజ్ అవగాహన కల్పించారు. ధరణి స్థానంలో ఈ భూభారతిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూన్ రెండు నుంచి గ్రామగ్రామానా రెవెన్యూ సదస్సులు నిర్వహించి గ్రామ ప్రజల సమక్షంలో విచారణ జరిపి సరైన పట్టాదారుడికి భూమి రికార్డులో చేర్చేవిధంగా సమస్యలను పరిష్కరించనున్నామని ఆయన తెలిపారు. అసలు హక్కుదారుడికి చెందాల్సిన భూమి వేరే వారి పేరుతో ఉంటే ఈ భూభారతి చట్టం ద్వారా గ్రామ ప్రజల సమక్షంలో వివరాలు విచారించి సరైన పట్టాదారుడికి భూమిని రికార్డుల్లో మార్చవచ్చునన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్ దత్తారెడ్డి, ఎంపీడీవో సీతారావమ్మ, ఏవో జావీద్, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానను ఆకస్మిక తనిఖీ

కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రభుత్వ దవాఖాను సందర్శించి వడదెబ్బకు చికిత్స పొందుతున్న రోగి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. రక్తపరీక్షాకేంద్రం, పలు రికార్డులు, హాజరు పట్టిక, ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. వైద్యులు వికాస్, సిబ్బంది ఉన్నారు.

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట, ఏప్రిల్ 22 : రాష్ట్రంలో నూతనంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టంలో భూసమస్యలు సులభ రీతిలో సమస్యలు పరిష్కారమవుతాయని కలెక్టర్ రాహుల్‌రాజ్, నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక రైతువేదికలో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం భూ వివాద రహిత తెలంగాణగా మార్చేందుకు ఈ భూ భారతి చట్టాన్ని ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, మండల ప్రత్యేకాధికారి ఆర్‌అండ్‌బీ ఈఈ సర్దార్‌సింగ్, ఎంపీడీవో విఠల్‌రెడ్డి, నాయకుల సురేందర్‌రెడ్డి, నారాగౌడ్, రాయిని మధు, తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు భక్షపతి

నర్సాపూర్, ఏప్రిల్ 22 : నర్సాపూర్ క్యాంప్ కార్యాలయంలో తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కాట్రోత్ సాయికుమార్‌కు రూ.54 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం పట్టణాధ్యక్షుడు పంబాల భిక్షపతి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. మాజీ ఎంపీటీసీ సూరారం నర్సింహా లు, బీఆర్ఎస్ నాయకులు రాజేశ్‌రావు, రాకేశ్ గౌడ్, సలీం, సద్దాం, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

నర్సాపూర్, ఏప్రిల్ 22 : పదవీ విరమణ ద్వారా ఖాళీలైన టీచర్ పోస్టులను పదోన్నతుల ద్వారా వెంటనే భర్తీ చేయాలని తపస్(తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం) జిల్లా అధ్యక్షుడు జిడ్డి ఎల్లం, ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే ప్రకటించాలని, పీఆర్‌సీని ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. తపస్ జిల్లా నాయకుడు నరేందర్ గౌడ్, రామచందర్ పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన పట్లోరి రాజు

కేటీఆర్‌ను కలిసిన మండలశాఖ అధ్యక్షుడు రాజు

చిన్నశంకరంపేట, ఏప్రిల్22 : మాజీ మంత్రి కేటీఆర్‌ను మంగళవారం చిన్నశంకరంపేట బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు పట్లోరి రాజు కలిశారు. కేటీఆర్ నివాసంలో చిన్నశంకరంపేట బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు రాజుతో పాటు ఇతర నాయకులు ఉన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి

పాపన్నపేట,ఏప్రిల్ 22 : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా వేసుకోవాలని పశుసంవర్ధక శాఖ ఇన్‌చార్జి జిల్లా అధికారి వెంకటయ్య సూచించారు. మంగళవారం మండల పరిధిలోని గాజులగూడెంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి ఇప్పించి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. కొడపాక ప్రాథమిక పశు వైద్య కేంద్రం డాక్టర్ ప్రవీణ్ కుమార్, సిబ్బంది అడివప్ప పాల్గొన్నారు.

ధ్రువపత్రాలు చూపించి వాహనాలు తీసుకెళ్లాలి

మెదక్ అర్బన్,ఏప్రిల్ 22 : జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ సేష్టన్‌లో ఉన్న 224 ద్విచక్రవాహనాలు, 9 త్రీ వీలర్స్, 6 ఫోర్ వీలర్స్ వాహనాలపై 102 సీఆర్‌పీసీ సెక్షన్ కింద కేసు నమోదు చేసి సంబంధిత పోలీస్‌స్టేషన్లలోని వాహనాలను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద భద్రపరిచినట్లు మంగళవారం ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. సంబంధిత డాక్యుమెంట్లు అధికారులకు చూపించి వాహనాలను తీసుకొనివెళ్లాలని సూచించారు. సమాచారం కోసం రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శైలేందర్ 8712 657912కు సంప్రదించాలని సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 22 : మండల పరిధిలోని మిర్జాపల్లి గిరిజన తండాలో మంగళవారం హౌసింగ్ పీడీ మాణిక్యం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలపై లబ్దిదారులకు పలు సూచనలు చేశారు. హౌసింగ్ డీఈ యాదగిరి ఏఈ విద్యాసాగర్‌రావు, ఎంపీడీవో దామోదర్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

అదనపు కలెక్టర్ నగేశ్

శెట్‌పల్లిలో తేమశాతం పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ నగేశ్

వెల్దుర్తి, ఏప్రిల్ 22 : రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అదనపు కలెక్టర్ నగేశ్ అన్నారు. మంగళవారం వెల్దుర్తి మండలంలోని శెట్‌పల్లికలాన్‌లో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా యంత్రాల ద్వారా ధాన్యం నుంచి తాలును తొలిగించడాన్ని, తేమశాతాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. జిల్లాలో 489 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, చాలా కేంద్రాల్లో కొనుగోళ్లు ముమ్మరంగా జరుగుతున్నాయని, మ రో రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో కొనుగోళ్లు ప్రారంభమవుతాయన్నారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ కృష్ణ, ఆర్ఐ నర్సింగ్‌యాదవ్, ఏపీఎం శంకరయ్య, సీసీ యాదగిరి, వీవోఏ సృజన, రైతులు ఉన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట, ఏప్రిల్ 22 : మండలంలోని నార్లపూర్‌లో ఐకేపీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి, సీసీ లక్ష్మి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలను సద్వినియో గం చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రవంతి, మహిళ సం ఘం అధ్యక్షురాలు రేవతి, వీవోఏలు రజిత, శ్యామల, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, లైన్‌మెన్ వీరేశం, నాయకులు చంద్రం, నాగరాజు, సుధాకర్, రైతులు ఉన్నారు.

కొల్చారంలో..

కొల్చారం, ఏప్రిల్ 22 : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ నాగేశ్ అన్నారు. మండల పరిధిలోని వరిగుంతం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యం రాశులను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ గఫర్ మియా, ఆర్ఐ ప్ర భాకర్, తదితరులు ఉన్నారు.

కౌడిపల్లిలో..

కౌడిపల్లి, ఏప్రిల్ 22 : ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బది లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ నాగేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని పీర్ల తండాలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్ రావు,తహసీల్దార్ ఆంజ నేయులు, ఏపీఎం సంగమేశ్వర్, ఆర్ఐ శ్రీహరి, రైతులు ఉన్నారు.

ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలి

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 22 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ మన్నన్ సూచించారు. మండల పరిధిలోని జంగరాయి గవ్వలపల్లిలో ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ధన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు.

చిన్నశంకరంపేట జంగరాయి కొనుగోలు కేంద్రంలో తూకాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ మన్నన్

వైద్య శిబిరం విజయవంతం

కార్యదర్శి స్రవంతికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దవాఖాన సిబ్బంది

నిజాంపేట, ఏప్రిల్ 22 : మండలంలోని నార్లపూర్‌లో అసైన్డ్ భూసమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందు ఆధ్వర్యంలో మల్లారెడ్డి దవాఖాన సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గ్రామ కార్యదర్శి స్రవంతి మంగళవారం ప్రారంభించారు. దాదాపు 250 మంది గ్రామస్తులకు వైద్యసిబ్బంది బీపీ, షుగర్, థైరాయిడ్,ఈసీజీ వంటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుదర్శన్, సొసైటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, చంద్రం, శ్రీశైలం, సుధాకర్, మల్లారెడ్డి దవాఖాన సిబ్బంది ఉన్నారు.

కరాటేతో ఆత్మరక్షణ, శారీరక పటుత్వం

బెల్టులు సాధించిన విద్యార్థులతో కరాటే మాస్టార్ నగేశ్

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 22 : కరాటేతో శారీరక పటుత్వం, ఆత్మరక్షణ, మానసికోల్లాసం కలుగుతాయని రెంజుకీ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు, సీనియర్ కరాటే మాస్టార్ నగేశ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం మెదక్‌లో గుల్షన్‌క్లబ్‌లో షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కరాటే పరీక్షలు నిర్వహించారు. ఈ కరాటే పరీక్షల్లో విజేతలకు నగేశ్ బెల్టులు ప్రదానం చేశారు. మాస్టార్లు విద్యాసాగర్, దినాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు చలువ పందిళ్లు ఏర్పాటు

కొల్చారం, ఏప్రిల్ 22 : మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి ఏడపాయల టీజంక్షన్ వద్ద ప్రయాణికుల సౌకర్యం కోసం మెదక్ ఆర్టీసీ డీఏం సురేఖ ఆధ్వర్యంలో మంగళవారం తాత్కాలిక బస్‌షెల్టర్‌ను ఏర్పాటు చేశారు. వెదురు తడకలతో కూడిన చలువ పందిళ్లు నిర్మించారు.

ఇండియన్ బ్యాంకు ఆధ్వర్యంలో వాటర్ కూలర్ల ఏర్పాటు

పాపన్నపేట, ఏప్రిల్ 22 : ఇండియన్ బ్యాంక్ మెదక్ సహకారంతో ఏడుపాయల్లో చల్లని తాగునీటి వాటర్ కూలర్లను ఏర్పాటు చేశారు. వన దుర్గాభవానీ దేవస్థానం ప్రసాద విక్రయ కౌంటర్ వద్ద ఒకటి, ఆలయం వద్ద ఒకటి మొత్తం రెండింటినీ ఏర్పాటు చేశారు. వీటిని ఆలయ సిబ్బంది మంగళవారం ప్రారంభించారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

సభను విజయవంతం చేయాలి

మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

అల్లాదుర్గం, ఏప్రిల్ 22 : వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఏప్రిల్ 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పిలుపునిచ్చారు. మంగళవారం రజతోత్సవ బహిరంగ సభ వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికి వదిలి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలు సంతోషంగా ఉన్న ప్రజలు, రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లెగడ్డ నర్సింహులు, పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, నాయకులు నవీన్‌రెడ్డి,సయ్యద్,కృష్ణాగౌడ్, రజినీకాంత్, రామాగౌడ్, దశరథ్, నారాయణరెడ్డి, బస్వరాజ్, అశోక్‌గౌడ్, రవి, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభకు దండులా కదలుదాం

సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ శ్రేణులు

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 22 : ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో తలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు రామదండులా తరలి వెళ్లి విజయవంతం చేద్దామని మాజీ మున్సిపల్ చైర్మన్లు మల్లికార్జుగౌడ్, బట్టి జగపతి, బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, కో-కన్వీనర్లు కృష్ణాగౌడ్, లింగారెడి పిలుపుచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ముఖ్యనాయకులతో కలిసి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, జయరాజ్, పెర్క కిషన్, చంద్రశేఖర్‌గౌడ్, ప్రభురెడ్డి, మాయ మల్లేశం, సాధిక్, బీఆర్ఎస్ నాయకులు మహ్మద్, రాధ, రాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యపై అధికారుల పర్యటన

చిలిపిచెడ్, ఏప్రిల్ 22 : నీటి సమస్య పరిష్కారానికి బద్రియ తండా పరిధిలోని బంజారా నగర్ తండా ప్రజలు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు. ఎమ్మెల్యే వెంటనే మిషన్ భగీరథ అధికారులకు ఫోన్ చేయడంతో అధికారులు ఇంటింటా తిరిగి నీటి సమస్య గురించి తెలుసుకున్నారు. గతంలో ఫిర్యాదు చేసినా స్పందించకపోవడంపై మంగళవారం తండా కు వచ్చిన మిషన్ భగీరథ డీఈ ప్రవీణ్, ఏఈ అన్వేష్‌రెడ్డి, ఎంపీడీవో ఆనంద్‌ను తండా ప్రజలు అడ్డుకొని నీటి సమస్యపై నిలదీశారు. ఇప్పటికైనా తాగు నీరు వచ్చేటట్లు చొరవ చూపాలని కోరారు.

బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 22 : బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని చందాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని చందాపూర్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఉచితంగా పుస్తకాలు అందించడంతో పాటు మధ్యాహ్న భోజనం ఉంటుందని తెలిపారు.

ముగిసిన బేతాళ స్వామి జాతర

పాచి బండ్ల ఊరేగింపు

అల్లాదుర్గం, ఏప్రిల్ 22 : మెదక్ జిల్లా లో రెండో అతి పెద్ద జాతరగా పేరుగాంచిన బేతాళ స్వామి జాతర మంగళవారంతో ముగిసింది. తొమ్మిది రోజులు పాటు వైభవంగా కొనసాగిన జాతర చివరి రోజు మంగళవారం పాచి బండ్ల ఊరేగింపుతో ముగిశాయి. పాచి బండ్ల ఊరేగింపు తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

ఇంటర్ ఫలితాల్లో 'గీతా' విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు

రాష్ట్ర స్థాయి 2వ ర్యాంకు సాధించిన విద్యార్థినిని అభినందిస్తున్న కళాశాల చైర్ పర్సన్ ఉష, కరస్పాండెంట్ రామాంజనేయులు

తూప్రాన్, ఏప్రిల్ 22 : ఇంటర్ ఫలితాల్లో తూప్రాన్ 'గీతా కళాశాల' విద్యార్థిని టి. కృతిక మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు 468 మార్కులతో రాష్ట్ర స్థాయి రెండో ర్యాంకు సాధించగా, బైపీసీ విభాగంలో సీహెచ్. మహేశ్ 440 మార్కులకు 433 మార్కులు, సీఈసీ విభాగంలో సాజిద్ 500 మార్కులకు 468 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ఎన్.కీర్తన 992 మార్కులు, బైపీసీ విభాగంలో బి. శ్రీజ 994 మార్కులు, సీఈసీ విభాగంలో సీహెచ్.నిహారిక 969 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రామాంజనేయులు మాట్లాడుతూ అధ్యాపకుల ప్రణాళికాబద్ధ మైన కృషి, విద్యార్థుల క్రమశిక్షణ, నిరంతర శ్రమ కారణమన్నారు. కళాశాల చైర్ పర్సన్ ఉష, డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్తా, కృష్ణ, ప్రసాద్‌తో పాటు, కళాశాల ప్రిన్సిపాల్ రాజు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సుధారాణి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

కృతిక, 468/470 | శ్రీజ, 994/1000 | మహేశ్ యాదవ్, 433/440 | సాజిద్, 468/500 | కీర్తన, 992/1000 | నిహారిక, 969/1000

ఆర్థిక సాయం

డిపాజిట్ పత్రాలు అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

చేగుంట, ఏప్రిల్ 22 : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇరు కుటుంబాలకు రూ. 3 లక్షల ఆర్థిక సాయాన్ని చేగుంట ఎంఈవో నీరజ, ఉపాధ్యాయ సంఘాలు అందజేశారు. చేగుంట మండలం మక్కరాజిపేట కాంప్లెక్స్‌లో సీఆర్పీలుగా పనిచేస్తున్న జేత్రరాం తండాకు చెందిన రమేశ్, చందాయిపేటకు చెందిన ఎర్ర శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. చేగుంట మండల విద్యాధికారి నీరజ సహకారంతో మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు ముందుకు వచ్చి వారి ఆధ్వర్యంలో రూ. 3లక్షలు మంగళవారం రమేశ్, శ్రీనివాస్ పిల్లల పేర సుకన్య సమృద్ధి అకౌంట్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్‌తో చేసి సంబంధించిన పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. మక్కరాజిపేట కాంప్లెక్స్ హెచ్ఎం అమరశేఖర్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, పాండు, గజగట్ల నాగరాజు, సిర్పీ రమేశ్ తదితరులు ఉన్నారు.

ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన దళిత నేతలు

వెంకటయ్యకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దళిత సంఘం నాయకులు

నిజాంపేట, ఏప్రిల్ 22 : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను స్వగ్రామం భూంపల్లిలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు ఎమ్మార్పీఎస్ టీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. మెదక్, కామారెడ్డి,నిజామాబాద్ జిల్లాలో దళ